**జనపనారకు పెరిగిన ధర**

జనపనారకు కనీస మద్దతు ధర పెరిగింది. 6% పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. గతంలో రూ. 5335 ఉండగా, ప్రస్తుతం అది రూ. 5650కు చేరింది.

**పెరగనున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ:** డిజిటల్ ఆర్థిక వ్యవస్థ 2030 నాటికి జీడీపీలో ఐదో వంతుకు చేరుతుందని ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం డిజిటల్ రంగం జాతీయాదాయంలో 11.74% ఉందని రెప్పింది. 2022–23లో దీని విలువ మొత్తం రూ. 31.64 లక్షల కోట్లు ఉంది.



## జాతీయం

### భారత్‌లో సింగపూర్ అధ్యక్షుడు


- భారత్, సింగపూర్ మధ్య 60 సంవత్సరాల దౌత్య సంబంధాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు షణ్ముగరత్నం భారతదేశంలో పర్యటించారు. జనవరి 14 నుంచి 18 వరకు ఆయన భారత్‌లో ఉన్నారు. ఇరు దేశాలు 60 సంవత్సరాలకు సంబంధించిన ఒక స్మారక స్టాంప్‌ను విడుదల చేశాయి. ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయాన్ని సందర్శించారు.

### 99.1 కోట్ల ఓటర్లు

- దేశంలో ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 99.1 కోట్లుగా ఉందని ఎన్నికల సంఘం పేర్కొంది. గతేడాది లోక్ సభకు నిర్వహించిన ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 96.88 కోట్లు ఉంది. 2024లో ఓటర్ల లింగ నిష్పత్తి 948 ఉండగా 2025 నాటికి 954కు చేరిందని ఎన్నికల సంఘం వెల్లడించింది.

### సభాపతుల సమావేశం

- 85వ అఖిల భారత సభాపతుల సమావేశం బీహార్‌లోని పాట్నాలో జనవరి 20న



నిర్వహించారు. శాసన సభల సమావేశాలు సజావుగా జరిగేలా చూడాలని ఇందుకు పాలక, ప్రతిపక్ష సభ్యుల సహాయం తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే అన్ని శాసన వ్యవస్థలను కలిపేలా ఒక డిజిటల్ వేదికను అందుబాటులోకి తేవాలని కూడా తీర్మానించారు.

### సింధూ నది జలాల ఒప్పందం

- కిషన్ గంగ, రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ విషయంలో పాకిస్థాన్ లేవనెత్తుతున్న అభ్యంతరాలను తటస్థ నిపుణుడి ద్వారా పరిశీలించవచ్చని, దీనికి మధ్యవర్తిత్వ వ్యవస్థ అవసరం లేదని ప్రపంచ బ్యాంక్ నియమించిన తటస్థ నిపుణుడు మైఖేల్ లినో పేర్కొన్నారు. భారత్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌లపై పాకిస్థాన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనికి మధ్యవర్తిత్వాన్ని కోరుతున్న నేపథ్యంలో మైఖేల్ లినో తన వైఖరి వెల్లడించారు. ఇది భారత్ చెబుతున్న అంశాన్నే ప్రతిబింబించింది.

### ఐఐటీఎం పరిశోధన

- డెంగీ వ్యాపించే పరిస్థితులను పసిగట్టి ముందుస్తు హెచ్చరిక వ్యవస్థను పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీయోరాలజీ అభివృద్ధి చేసింది. ఉష్ణోగ్రత, తేమ శాతం ఆధారంగా దీన్ని గుర్తిస్తారు.

## అంతర్జాతీయం

### నేపాల్

- నేపాల్‌లో ఉత్తర కర్నాలి ప్రాజెక్ట్ నిర్మాణానికి భారత్‌కు చెందిన ఐఆర్ఈడీఏ, ఎస్‌జేవీఎన్, జీఎంఆర్ లిమిటెడ్‌తో నేపాల్‌కు చెందిన నేపాల్ విద్యుత్ ప్రాధికార సంస్థ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కర్నాలి నదిపై దీన్ని నిర్మిస్తున్నారు. దీని సామర్థ్యం 900 మెగావాట్లు.



### చైనా

- ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గాన్ని చైనాలో నిర్మిస్తున్నారు. దీని పొడవు 22.13 కిలోమీటర్లు. ఆ దేశంలోని ఉర్ముఖి నుంచి యూలీ ప్రాంతాలను ఇది అనుసంధానం చేస్తుంది.

### కంపాల ప్రకటన

- సుస్థిర వ్యవసాయ విధానానికి ఆఫ్రికా దేశాలు ఉగాండాలోని కంపాలలో సమావేశం నిర్వహించాయి. ఈ నేపథ్యంలో కంపాల ప్రకటనను జనవరి 11న వెలువరించారు. పోషకాహార భద్రత, వ్యవసాయ సమ్మిళిత వృద్ధి, సేంద్రీయ వ్యవసాయ ఆహార పదార్థాలను పెంచాలని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. పరిపాలనలో వ్యవసాయ ఆహార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కూడా నిర్ణయించారు.



మలాబో ప్రకటనకు, కంపాల ప్రకటనను కొనసాగింపుగా పేర్కొన్నారు.

### కాల్పుల విరమణ

- ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జనవరి 15న కుదిరింది. జనవరి 19 నుంచి అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో దీన్ని అమలు చేయనున్నారు. బందీలను విడిచిపెట్టడంతో పాటు గాజాలో ఆక్రమణల నుంచి ఇజ్రాయెల్ వైదొలగనుంది.

## తెలంగాణ

### ఇన్‌కాయిస్

- సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారం–2025ను ఇన్‌కాయిస్‌కు లభించింది. ఇది సంక్షిప్త రూపం. దీన్ని విస్తరిస్తే ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్. హైదరాబాద్ కేంద్రంగా ఇది పని చేస్తుంది.



### దావోస్ పర్యటనలో పెట్టుబడులు

- స్విట్జర్లాండ్‌లోని దావోస్ కేంద్రంగా ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశాన్ని నిర్వహిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి. మొత్తం 16 కంపెనీలు సుమారు రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాయి.

### పెట్టుబడులు పెట్టనున్న సంస్థలు

- రూ. 45,500 కోట్ల పెట్టుబడులకు సన్ పెట్రో కెమికల్స్‌తో ఒప్పందం కుదిరింది. నాగర్‌కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్ట్‌లను నెలకొల్పనుంది. ఈ మూడు ప్రాజెక్ట్‌ల ఇంధన సామర్థ్యం 3400 మెగా వాట్లు.
- ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ రూ. 60,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.
- హైదరాబాద్‌లో తమ సంస్థను విస్తరిస్తున్నట్లు విప్రో సంస్థ ప్రకటించింది. గోపన్‌పల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్ రానుంది.
- హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ కూడా విస్తరించనుంది. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త కేంద్రానికి రూ. 750 కోట్ల పెట్టుబడులను పెట్టనున్నారు.
- హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ. 15 వేల కోట్లు వ్యయం చేయనుంది. దీని సామర్థ్యం 300 మెగా వాట్లు.
- అమెరికాకు చెందిన ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక ఆర్టిఫీషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. ఇందుకు రూ. 5000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.
- తెలంగాణలో రూ. 10 వేల కోట్లతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదిరింది.
- తెలంగాణ రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్‌ను జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.
- ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ సంస్థ హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. 2007 నుంచి ఈ సంస్థ హైదరాబాద్ నుంచి సేవలను అందిస్తుంది. తాజాగా కొత్త కేంద్రాన్ని ఏర్పాటు



చేసేందుకు అంగీకరించింది.
- తెలంగాణలో రాకెట్ తయారీ, ఇంటిగ్రే





షన్, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకు స్కైరూట్‌తో ఒప్పందం కుదిరింది. రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.
- అనంతగిరి కొండల్లో ప్రపంచ స్థాయి వెల్‌నెస్ రిసార్ట్‌ను నెలకొల్పేందుకు మరో ఒప్పందం కుదిరింది. ఇందుకోసం ఎంఈఐఎల్ రూ. 1000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.
- తెలంగాణలో పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని యూనిలీవర్ సంస్థ ప్రకటించింది. కామారెడ్డి జిల్లాలో స్థలాన్ని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

### ఆలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు

- రాష్ట్రంలోని దేవాలయాల భూముల్లో సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. అందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం 22 దేవాలయాల పరిధిలో 719.12 ఎకరాల్లో కసరత్తు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్లను నెలకొల్పి సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. ఆలయాల భూముల్లో అత్యధికంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే 356.34 ఎకరాల స్థలాలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 109.06 ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 96.36 ఎకరాలు గుర్తించారు.

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### ఉపగ్రహ సమూహం

- పిక్సెల్ అనే ప్రైవేట్ అంతరిక్ష సాంకేతిక సంస్థ ఫైర్ ఫ్లై పేరుతో ఒక ఉపగ్రహ సమూహాన్ని అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించింది. స్పేస్ ఎక్స్‌కు చెందిన వాహక నౌకను ఇందుకు వినియోగించారు. ఒక ప్రైవేట్ సంస్థ ఉపగ్రహ సమూహాన్ని భారత్‌లో ప్రయోగించడం ఇదే ప్రథమం.



### ప్రయోగ వేదిక

- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం వద్ద మూడో ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపే ప్రయోగ వేదికను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు సుమారు రూ. 3984.86 కోట్లను మంజూరు చేసింది. ముఖ్యంగా పునర్వినియోగ వాహక నౌకలను ప్రయోగించేందుకు ఇది అనువుగా ఉంటుంది.

## క్రీడలు

### వాంఖడే స్టేడియంలో రికార్డ్

- వాంఖడే స్టేడియంలో ముంబయి క్రికెట్ అసోసియేషన్ గిన్నిస్ రికార్డ్‌ను నమోదు చేసింది. స్టేడియంలో తొలి అంతర్జాతీయ క్రికెట్



మ్యాచ్‌ను 1973 జనవరి 23న నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 23తో 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో 14,505 బంతులతో 'ఫిఫ్టీ ఇయర్స్ ఆఫ్ వాంఖడే స్టేడియం' అని రాశారు. క్రికెట్ బంతులతో అతిపెద్ద ఇంగ్లిష్ వాక్యం ఇదే. దీనికి గిన్నిస్ పుస్తకంలో చోటు దక్కింది.

### ఖోఖో విజేత భారత్



- జనవరి 13 నుంచి 19 వరకు నిర్వహించిన ఖోఖో ప్రపంచకప్ పురుషులు, మహిళల విభాగంలో భారత్ విజయం సాధించింది. రెండు సందర్భాల్లోనూ తుదిపోరులో నేపాల్ జట్టును ఓడించింది. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అరెనాలో ఈ పోటీలను నిర్వహించారు. ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఇంటర్నేషనల్ ఖోఖో ఫెడరేషన్ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహించాయి.

## వార్తల్లో వ్యక్తులు

### డోనాల్డ్ ట్రంప్



- అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఈ పదవిని చేపట్టడం ఇది రెండోసారి. అధికారంలోకి రాగానే పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. పారిస్ పర్యావరణ ఒప్పందం, ప్రపంచ ఆరోగ్య సంస్థల నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఉత్తర అమెరికాలో అత్యంత ఎత్తయిన పర్వతం దెనాలి పేరును మెకెన్లీగా మార్చారు. యెమెన్‌లోని హోతీ తిరుగుబాటుదార్లను ఉగ్రవాద వ్యవస్థగా ప్రకటించారు. అలాగే జన్మతః పౌరసత్వం లభించే హక్కును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యనిర్వాహక ఆదేశాన్ని సియాటెల్‌లోని ఫెడరల్ కోర్ట్ జడ్జి తాత్కాలికంగా నిలిపివేశారు.

### అలోక్ ఆరాధే

- బాంబే హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా అలోక్ ఆరాధే నియమితులయ్యారు. జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయను ఢిల్లీ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

### అరుణ్ మిశ్రా

- బీసీసీఐలో అంబుడ్స్‌మన్, ఎథిక్స్ ఆఫీసర్‌గా జస్టిస్ అరుణ్ మిశ్రా నియమితులయ్యారు.

### కృష్ణన్ వినోద్ చంద్రన్

- సుప్రీంకోర్ట్ న్యాయమూర్తిగా జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్‌ను నియమించారు. జనవరి 16న ఆయనతో ప్రధాన న్యాయమూర్తి ప్రమాణం చేయించారు. ఈ నియామకంతో ప్రస్తుతం సుప్రీంకోర్ట్‌లో జడ్జిల సంఖ్య 33కు చేరుకుంది.

### ఊర్వసి సిన్హా



- ప్రతిష్ఠాత్మక గేట్స్–కేంబ్రిడ్జ్ ఇంపాక్ట్ ప్రైజ్–2025ను భారత భౌతిక శాస్త్రవేత్త ఊర్వసి సిన్హాకు ప్రకటించారు. ప్రస్తుతం ఆమె రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

